క్లుప్తంగా

రైతుల వివరాల సేకరణ

సిరికొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పంట రుణామాఫీ కోసం శనివారం పెద్దవాల్గోట్‌లో ఏవో నర్సయ్య రైతుల వివరాలను సేకరించారు. కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం సర్వే చేపట్టారు. రుణాలు తీసుకున్న రైతులకు సంబందించి ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాలో పేర్లు వేరుగా ఉంటే ఈ నెల 7లోపు బ్యాంకులో సంప్రదించి తప్పులను సరి చేసుకోవాలని ఏవో సూచించారు. ఏఈవోలు కృష్ణారెడ్డి, మోహన్, నిఖిల్, ప్రణతి రైతులు పాల్గొన్నారు.

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి



ధర్పల్లి: ప్రజలు పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై రామకృష్ణ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ.. వినాయక మండపాలకు ఆన్‌లైన్‌లో అనుమతి తీసుకోవాలని సూచించారు. గణేష్ మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదన్నారు. నిమజ్జనం రోజు గణేష్ విగ్రహాలను ఉదయం పూటనే తరలించాలని పేర్కొన్నారు. ఏఎస్సై దుర్గాప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో జిల్లా వెనుకబాటు



నిజామాబాద్‌అర్బన్: విద్యారంగంలో జిల్లా వెనుకబడిందని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో శనివారం తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. టీజీవీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భానుచందర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రభుత్వ ఇంజినీరింగ్, ఫార్మ, వెటర్నరి కళాశాలలు అందుబాటులో లేవన్నారు. జిల్లా విద్యారంగంపై ప్రభుత్వాలు దృష్టిసారించడం లేదన్నారు. రానున్న రోజుల్లో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం టీజీవీపీ కార్యచరణ ప్రకటిస్తుందన్నారు. నాయకులు లాల్‌సింగ్, అనిల్, కల్యాణ్ పాల్గొన్నారు.

సమగ్ర విచారణ చేపట్టాలి



నిజామాబాద్‌అర్బన్: రుద్రూర్ వ్యవసాయ పరిశోధన కేంద్రంలోని హాస్టల్‌లో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ విద్యార్థిని ఆత్మహత్యపైన సమగ్ర విచారణ చేపట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. నగరంలోని నీలం రామచంద్రయ్య భవన్‌లో శనివారం నిర్వహించన సమావేశంలో వారు మాట్లాడారు. హాస్టల్ వార్డెన్, ప్రిన్సిపల్‌ను, కళాశాల అధికారులను విచారణ చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. నాయకులు కర్క గణేష్, నసిర్, సృజన్, శివ కుమార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



సుభాష్‌నగర్: నగరంలో శనివారం 'చలో విద్యుత్ సౌధ' కార్యక్రమ వాల్‌పోస్టర్లను విద్యుత్ ఓసీ, బీసీ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా కన్‌స్ట్రక్షన్ డీఈ డి వెంకటరమణ మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం సమితి ఆధ్వర్యంలో ఈనెల 4న చలో విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా చైర్మన్ బాశెట్టి సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం నష్టపోయిన బీసీ, ఓసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా కో చైర్మన్ శ్రీనివాసరావు, కన్వీనర్ రమణ, కో కన్వీనర్ శ్యామ్, డీఈలు ఆరోగ్యరాజ్, సత్య ప్రకాష్, ఏడీఈలు తోట రాజశేఖర్, రాజేందర్, శ్రీనివాస్, ఆనంద్‌రాజ్, నాయకులు హరికృష్ణ, కాశీనాథ్, ఆర్ సుమిత, శివకుమార్ పాల్గొన్నారు.

పాంగ్రాలో అన్నీ సమస్యలే..

- అధ్వానంగా రహదారులు
- అస్తవ్యస్తంగా డ్రెయినేజీలు
- ఇబ్బందుల్లో ప్రజలు
- పట్టించుకోని అధికారులు



పాంగ్రాలో గుంతలమయంగా మారిన రహదారి



రోడ్డు పక్కన పారుతున్న మురుగునీరు

నిజామాబాద్ రూరల్: నగర కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్ పాంగ్రా సమస్యలతో సతమతమవుతోంది. కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా అధికారులు ఎవరూ కూడా పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

రూరల్ మండల పరిధిలోని పాంగ్రా నాల్గవ డివిజన్ పరిధిలోకి వస్తుంది. కార్పొరేషన్‌లోని మారిన సమస్యలు మాత్రం తీరడం లేదు. డ్రెయినేజీలు అస్తవ్యస్తంగా మారడంతో మురుగునీరంతా ఎక్కడికక్కడ నిలిచిపోతుంది. దీంతో అవి దోమలకు ఆవాసాలుగా మారడంతో ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. రోడ్లపక్కన మురికి కాలువల చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో నీటి పారకం సరిగా కావడం లేదు. అలాగే అంతర్గత రోడ్లతో పాటు జిల్లాకేంద్రానికి వెళ్లే రహదారి సైతం అధ్వానంగా మారాయి. కంకరతేలి, గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కురిస్తే గుంతలో వర్షపునీరు నిలుస్తోంది. దీంతో ఎక్కడ గుంత ఉందో తెలియక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇదివరకే వర్షానికి రెండు చోట్ల రోడ్డు కోతకు గురయినప్పటికీ అధికారులు ఎలాంటి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయడం లేదు. అలాగే పారిశుధ్యంపై సానిటేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి..

పాంగ్రాలో డ్రెయినేజీలు, రహదారులు అధ్వానంగా మారాయి. సమస్యలను గతంలో అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికైన అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలి.

– లింగం, పాంగ్రా

అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభం



బర్ధిపూర్‌లో హెల్త్ సెంటర్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. రూరల్ మండలంలోని సారంగాపూర్ జిల్లా జైలుకు బీటీ రోడ్డు కోసం శనివారం ఆయన పనులకు శంకుస్థాపన చేశారు. డిచ్‌పల్లి మండలం నడిపల్లి, బర్ధిపూర్, ధర్మారం గ్రామాల్లో హెల్త్ సెంటర్లను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటప్రకారం రైతు రుణమాఫీ చేసి చూపిందని వివరించారు. అంతేకాకుండా ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో పార్టీ సఫలీకృతం అయిందన్నారు. రూరల్ నియోజకవర్గంలో రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, ప్రజలు కాంగ్రెస్‌కు అండగా ఉండాలని కోరారు. ఐడీసీఎంస్ చైర్మన్ తారాచంద్, మోత్కూరి నవీన్‌గౌడ్, వాసుబాబు, చింత శ్రీనివాస్, మహ్మద్ బాబా, సాయిప్రసాద్, ధర్మాగౌడ్, బాడ్సి శేఖర్‌గౌడ్, అమృతపూర్ గంగాధర్, ఎల్లయ్య, కంచెట్టి గంగాధర్, మేక బాగారెడ్డి, కొసరాజు రామకృష్ణ, కోట్ల బాస్కర్, వెంకటరెడ్డి, దేవరాజ్ పాల్గొన్నారు.

సెల్‌టవర్ నిర్మాణం అడ్డగింత

ధర్పల్లి: మండల కేంద్రంలో శనివారం చేపట్టిన జియో సెల్‌టవర్ నిర్మాణ పనులను స్థానికులు అడ్డుకున్నారు. వెంటనే పనులను ఆపాలని నిరసన వ్యక్తం చేశారు. కాలనీవాసులు మాట్లాడుతూ. టవర్ ద్వారా వచ్చే రేడియోషన్ ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. అనంతరం ఎంపీడీవోకు, గ్రామపంచాయతీ అధికారులకు వారు వినతిపత్రాన్ని అందజేశారు.



నిర్మాణ పనులను అడ్డుకుంటున్న స్థానికులు

ఘనంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు





హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు.. సిరికొండలో పండ్లు పంపిణీ చేస్తున్న నేతలు

మోపాల్: నగరశివారులోని బోర్గాం(పి) 5వ డివిజన్‌లో శనివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హనుమాన్ ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాదం వితరణ చేశారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యుడు యాదల నరేష్, నాయకులు రచ్చ ఆనంద్, కొంక సుదర్శన్, పురుషోత్తం, కళ్యాణ్, దండు శ్రీకాంత్, హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు రాజమౌళి, హన్మండ్లు, తిరుపతి, వెంకటి, పండరి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. రాజేశ్వర్‌రెడ్డి, రుమాండ్ల శ్రీనివాస్, నక్క రాజేశ్వర్, రామస్వామి, గోపి, గంగారెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయం ప్రారంభం



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సిరికొండ: మండల కేంద్రంలోని లొంక రామలింగేశ్వరస్వామి ఉపాలయంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయాన్ని శనివారం ప్రారంభించారు. తాపీ మేస్త్రీ గురువయ్య సొంత ఖర్చులతో హనుమాన్ ఆలయాన్ని నిర్మించారు. పురోహితులు నాగరాజు ప్రత్యేక పూజలు చేసి ఆలయాన్ని ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, గంగాధర్, సంతోష్, సురేష్, నిర్మాణదాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

డాక్టర్ విశాల్‌కు సత్కారం



విశాల్‌కు జ్ఞాపికను అందజేస్తున్న నిర్వాహకులు

నిజామాబాద్‌నాగారం: అయోధ్యలో శనివారం నిర్వహించిన సెంట్రల్ జోన్ సైకియాట్రిక్ సొసైటీ 45వ వార్షిక సదస్సులో జిల్లాకు చెందిన డాక్టర్ విశాల్ ఆకుల పాల్గొన్నారు. సదస్సులో పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు వివిధ పరిశోధనా పత్రాలను సమర్పించారు. అనంతరం ఆర్గనైజింగ్ చైర్మన్ జ్ఞానేంద్రకుమార్, సెక్రటరీ కుమార్, వైభవ్‌భాయ్ తదితరులు విశాల్‌కు జ్ఞాపిక, సర్టిఫికేట్‌ను అందించి, సత్కరించారు.

పదవీ విరమణ సన్మానం



డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యురాలు మాధవి శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా మాధవిని సిబ్బంది ఘనంగా సన్మానించారు. జిల్లా ఆయుష్ విభాగం ఇన్‌చార్జి నారాయణరావు, గంగాదాస్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో..

ఖలీల్‌వాడి: నగరంలోని డీసీపీ సీసీ కార్యాలయంలో ఎస్‌ఎస్బీ ఎస్సై సీహెచ్ బాల్‌సింగ్ పదవీవిరమణ సందర్భంగా శనివారం ఆయనను డీసీపీ(అడ్మిన్) కోటేశ్వర్‌రావు సన్మానించారు. సూపరింటెండెంట్లు శంకర్, బషీర్. స్పెషల్ బ్రాంచ్ సీఐ శ్రీశైలం, ఎస్సైలు సంతోష్ రెడ్డి, సాయన్న తదితరులు ఉన్నారు.

సీనియర్ అసిస్టెంట్‌కు..



నిజామాబాద్‌అర్బన్: జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ (ఏఆర్ఈ) విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తించిన ఎండీ రవూఫ్ శనివారం పదవీ విరమణ చేశారు. ఈసందర్భంగా నగరంలోని కార్యాలయంలో ఆయనకు సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ సమాచార ఇంజినీర్ ఉమేష్ చంద్రారావు, రిటైర్డ్ అధికారి రాములు, డీపీఆర్‌వో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మాజిద్, బాలాజీ, హైమద్ పాషా, సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.

వర్తకులకు సరైన సౌకర్యాలు కల్పించాలి



నిజామాబాద్ రూరల్: నగరంలో కూరగాయలు అమ్మే వర్తకులకు సరైన సౌకర్యాలు కల్పించాలి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య కోరారు. ఈమేరకు శనివారం ఆయన నగర మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మంద మకరందుకు వినితిపత్రం అందజేశారు. అంతకుముందు నగరంలోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నగరంలోని గాంధీగంజ్, హమాల్వాడి చౌరస్తా, సుభాష్ నగర్, పులాంగ్, కోటగల్లిలలో కూరగాయల వర్తకులు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మార్కెట్ షెడ్ల నిర్మాణం చేసినా, అవి నిరుపయోగంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెజిటెబుల్ వెండర్స్ యూనియన్ కార్యదర్శి సలీం, కండ్లకోయ ప్రసాద్, కోశాధికారి సాయిలు, అశోక్, నయీమ్, కార్మికులు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,400	వెండి (కిలో)	90,200
22 క్యారెట్స్	68,635		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	30	50
బెండకాయ	15	30	పచ్చిమిర్చి	15	30
బీరకాయ	35	50	దోసకాయ	15	30
దొండకాయ	25	50	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	50	70	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిపువ్వు	30	50
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	80	120	కరివేపాకు	40	60
మెంతికూర	80	120	చామగడ్డ	40	60
కొత్తిమీర	150	200	గోరుచిక్కుడు	30	50
పుదీనా	50	75	చిక్కుడుకాయ	45	70
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సరిపోదా శనివారం(తెలుగు) -10.10. 1.15. 4.20.7.30. 10.40
స్క్రీన్-2	మారుతినగర్(తెలుగు)-10.30 కమిటీ కుర్రోళ్లు(తెలుగు)-1.30.10.30 డిమోంటికాలనీ-2(తెలుగు)-4.30 స్త్రీ-2(హిందీ)- 7.30
స్క్రీన్-3	ఆయ్(తెలుగు)-10.35. 4.30. 10.15 తంగలాన్(తెలుగు)-1.30.7.15

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సరిపోదా శనివారం(తెలుగు)- 9.00. 12.30.4.00.7.30.11.00
స్క్రీన్-2	స్త్రీ-2(హిందీ)-12.00.3.15.6.30. 9.45
స్క్రీన్-3	కాలం రాసిన కథలు(తెలుగు)-10.05 కమిటీకుర్రోళ్లు(తెలుగు)--1.00.10.40 తంగలాన్(తెలుగు)-4.15 ఆయ్(తెలుగు)-7.35
స్క్రీన్ -4	డిమోంటికాలనీ-2(తెలుగు)-12.50 10.10 ఆయ్(తెలుగు)-3.55 మారుతినగర్ సుబ్రమణ్యం (తెలుగు)-7.00
దేవి	సరిపోదా శనివారం(తెలుగు)
నటరాజ్	తంగలాన్(తెలుగు)
విజయ్	కమిటీ కుర్రోళ్ళు (తెలుగు)
లలితామహాల్	మిస్టర్ బచ్చన్(తెలుగు)

సంక్షిప్తం

ఘనంగా న్యూట్రిషన్ వీక్ వేడుకలు

సిరికొండ: మండల కేంద్రంలోని ప్రతిభ హైస్కూల్‌లో శనివారం న్యూట్రిషన్ వీక్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వివిధ రకాల ఫలాలు, వాటి ద్వారా లభించే పోషకాల గురించి వివరించారు. హెచ్‌ఎం అశోక్, సుంకం పల్లవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు సంగీత్ కల్చరల్ అకాడమీ వార్షికోత్సవం



నిజామాబాద్ రూరల్: నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఆదివారం మధ్యాహ్నం సంగీత్ కల్చరల్ అకాడమీ వార్షికోత్సవం నిర్వహించనున్నట్టు అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగాధర్ తెలిపారు. నగరంలోని అకాడమీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ మంద మకరందు, విశిష్ట అతిధులుగా ప్రముఖ సినీనటి ఎస్తేర్ నరోన్హా, సినీ రచయిత కాసర్ల శ్యాం పాల్గొంటున్నారని వివరించారు. సాహితీప్రియులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

విద్యార్థులకు అభినందన

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ టెన్నికాయిట్ పోటీలకు ఎన్నికయినట్లు హెచ్ఎం సురేందర్ తెలిపారు. ఈసందర్భంగా ఎంపికైన విద్యార్థులను శనివారం పాఠశాలలో ఆయన అభినందించారు. పీడీ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

హైదరాబాద్ తరలిన పీవోడబ్ల్యూ సభ్యులు

సిరికొండ: హైదరాబాద్‌లో జరుగుతున్న ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర మహసభలకు శనివారం మండల ప్రతినిధులు తరలివెళ్లారు. సంఘ సభ్యులు లక్ష్మీ, పద్మ, లాస్య, సత్తెవ్వ, రామలత, సునీత, కళ్యాణి, రాధ, అనిత తదితరులు వెళ్లారు.

మాదిగ ఐక్యవేదిక మండల సమావేశం



సిరికొండ: మండల కేంద్రంలో శనివారం మాదిగ ఐక్య వేదిక మండల సమావేశం నిర్వహించారు. వేదిక భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్లు మండలాధ్యక్షుడు నక్క రాజేందర్ తెలిపారు. ఉపాధ్యక్షుడు బుచ్చన్న, మహేందర్, శ్రీకాంత్, దీపక్, జెన్ను శ్రీనివాస్, శంకర్, నరేందర్, రాజేశ్వర్, రమేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలి

తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు తెయూలో శనివారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. రాజేశ్వర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. నాయకులు ప్రిన్స్, రవీందర్, గోపి, రాకేష్, బాలాజీ, భారత్, మణికంఠ, నితిన్, దర్శు పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

జిల్లా కేంద్ర గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయానికి శనివారం బీఎస్‌రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు రూ.25వేల విలువ గల పుస్తకాలను అందజేశారు. ఫౌండేషన్ చైర్మన్ బీఎస్ రావు, డిప్యూటీ లైబ్రేరియన్ రాజిరెడ్డి, అసిస్టెంట్ లైబ్రేరియన్‌తారకం, ఐఎంఏ అధ్యక్షుడు దామోదరావ్, రాజకుమర్ సుబేదార్, వైద్యులు కవిత, రవింద్రనాథ్‌సూరి, నరాల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలను అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు